క్లుప్తంగా

సన్మానం


సన్మానిస్తున్న శ్రీనివాసరావు తదితరులు

ఖమ్మం సహకారనగర్: జిల్లా ఖజానా శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్(ఏటీవో)గా విధులు నిర్వహించి బుర్రి విజయ్‌కుమార్ పదవీ విరమణ పొందటంతో ఆదివారం నగరంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడగా టీజీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి, ఖజానా శాఖ డీడీ నర్సింహం, నాయకులు వై.వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

కామేపల్లి: మండలంలోని ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో నిర్మాణం పూర్తయినా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం సోమవారం నుంచి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ సుధాకర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన దరఖాస్తుదారులు తమ దరఖాస్తు ఫాంతో పాటు రేషన్‌కార్డు, పాస్‌ఫోటో, ఆధార్‌కార్డు జిరాక్స్‌ల సంబంధిత జీపీ కార్యదర్శి లేదా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను అందించాలన్నారు.

నేడు మంత్రి తుమ్మల పర్యటన

రఘునాథపాలెం: మండలంలోని గ్రామ పంచాయతీల్లో వివిధ అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించిన పర్యటన వివరాలు మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి వెల్లడించారు. మండలంలోని శివాయిగూడెం ఉదయం 9.30 గంటలకు, 10 గంటలకు పువ్వాడనగర్, 10.30 గంటలకు మంచుకొండ పంచాయతీల్లో పర్యటించి సీసీ రోడ్లు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని మమతరోడ్డు విద్యుత్ సెక్షన్ పరిధిలో లైన్లు మరమ్మతుల దృష్ట్యా సోమవారం సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చావా లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఈఆర్ఆర్ రిస్టార్స్, దేవీ అపార్ట్‌మెంట్, అక్షయ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఇరుముడి

కామేపల్లి: మండలంలోని పండితాపురం రామాలయంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు జక్కంపూడి ఉపేందర్,వీరన్న ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, మల్లికార్జునరావు, బానోత్ నరసింహానాయక్, శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, బక్కయ్య, గుగులోత్ కిషన్, పాటిబండ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	రోటీ కపడా రొమాన్స్
వినోద	భైరతి రణగల్
సాయిరాం	మెకానిక్ రాకీ
ఆదిత్య	కంగువ
శ్రీనివాస	అమరన్
సినీ గెలాక్సీ	జీబ్రా

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	50	బచ్చలికూర	3
వంకాయ	34		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	44	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	58	తోటకూర	3
దొండ	44		20
పొట్లకాయ	48	గోంగూర	4
చిక్కుడు	70		20
గోరుచిక్కుడు	38	మెంతికూర	2
క్యాబేజీ	34		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		40
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	68		25
బీట్‌రూట్	58	-ఖమ్మం వ్యవసాయం	

శరవేగంగా విస్తరణ పనులు

అల్లీపురం నుంచి మమతా జంక్షన్ వరకు నాలుగులైన్ల రోడ్డు

- రూ.25 కోట్లతో రోడ్డు, డివైడర్ల నిర్మాణం



కొనసాగుతున్న విస్తరణ పనులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం కార్పొరేషన్‌లో రెండు డివిజన్లను కలుపుతూ ఉన్న మమతా రోడ్డు జంక్షన్ నుంచి అల్లీపురం వరకు అర్అండ్‌బీ రోడ్డుకు మహర్దశ పట్టనుంది. రూ.25 కోట్ల అంచనాలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయడంతో ప్రారంభించిన రోడ్డు పనులు కొన్ని రోజులుగా శరవేగంగా సాగుతున్నాయి. ఖమ్మం నుంచి 14, 15 డివిజన్ ప్రజలే కాకుండా చింతకాని, కొణిజర్ల మండలంలోని పలు గ్రామాలకు లింక్‌గాఉన్న రోడ్డు నిత్యం రద్దీ ఉంటుంది. వ్యాపార, విద్య, రోజువారీ పనులకు వెళ్లే వారు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటి వరకు డబుల్ లైన్ రోడ్డుగా ఉండటంతో అనేక ప్రమాదాలు ఈ రోడ్డులో చోటు చేసుకోవడం, మృత్యువాత పడటం, కొంతమందికి అంగ్యవైకల్యంకు గురికావడం జరుగుతూనే ఉన్నాయి. నిర్మాణం పూర్తయితే రెండు నియోజకవర్గాలను కలిపే లింక్‌రోడ్డుగా కూడా ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ రోడ్డు నిర్మాణానికి సీఆర్‌పీ నిధులతో పనులు సాగిస్తున్నారు. ఇప్పటికే రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగించి అదనంగా పెంచే మరో రెండు లైన్లు ఇరువైపుల మట్టి తీసి కంకర నింపి రోలింగ్ పనులు సాగిస్తున్నారు. ఈ రోడ్డు పూర్తయితే నగర వాసులకే కాకుండా రెండు నియోజకవర్గాలకు మంచి లింక్ రోడ్డుగా ఉపయోగపడుతుంది. రోడ్డు నిర్మాణంతోపాటు, సెంట్రల్ డివైడర్ సైతం నిర్మాణం చేపట్టనున్నారు. డివైడర్‌తో పాటు, నగర శివారులో గ్రామాల వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

లైటింగ్ కోసం మంత్రిని కోరాం..



రోడ్డు విస్తరణ పూర్తయితే ప్రధాన సమస్యకు పరిష్కార మార్గం లభించినట్లు అవుతుంది. రోడ్డు మంజూరు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రుణపడి ఉంటాం. ఈ రోడ్డు నిర్మాణంతో రెండు నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. డివైడర్‌తోపాటు సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయించాలని మంత్రిని కోరుతున్నాం. దీంతో రాత్రి సమయంలో కూడా రాకపోకలకు సమస్య లేకుండా ఉంటుంది.

– రావూరి కరుణ, కార్పొరేటర్

స్వీపర్ల సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న సీతామహాలక్ష్మి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు, స్కావెంజర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు సీహెచ్.సీతామహాలక్ష్మి డిమాండ్ చేశారు. స్వీపర్లు, స్కావెంజర్ల సమావేశం ఆదివారం మీరాబీ అధ్యక్షతన స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీతామహాలక్ష్మి మాట్లాడుతూ.. కొన్ని పాఠశాలల్లో సగం వేతనం పినాయిల్, ఇతర మెటీరియల్ కొనుగోలు చేసేందుకు ప్రధానోపాధ్యాయులు తీసుకుంటున్నారని ఆరోపించారు. స్వీపర్లకు ఏడాది కాలంగా వేతనాలు చెల్లించడం లేదని, బాకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిలక్ష్మి, దేవా, గౌస్, పుల్లారావు, సుజాత, రామస్వామి, ముంతాజ్. అన్నపూర్ణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల పక్షం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని బచ్చోడులో అఖిలపక్షం బృందం నాయకులు వడ్ల కళ్లాలను సందర్శించి ధాన్యం రాశులను పరిశీలించారు. గ్రామంలో వందల మంది రైతులు వడ్లను ఆరబెట్టి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నా ఇంతవరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్రీను, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, నాయకులు జక్కుల యాదగిరి, రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బింగి రమేష్, తుళ్లూరు నాగేశ్వరరావు, అంగిరేకుల నరసయ్య, గొర్రెపాటి దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కామేపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని గుండా భిక్షమరెడ్డి భవన్‌లో డీవైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం దేగల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా నిరుద్యోగులకు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు నవీన్, రాము, రవి, ఉపేందర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జనకు తరలిన నాయకులు


బస్సును ప్రారంభిస్తున్న వీరభద్రం


నేలకొండపల్లి: బయలుదేరిన నాయకులు



కామేపల్లిలో..


ఖమ్మం మయూరిసెంటర్ (ఖమ్మం మామిళ్లగూడెం): ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని జింఖాన గ్రౌండ్స్‌లో నిర్వహించే మాలల సింహగర్జనకు సంఘం నాయకులు, మాలలు వెళ్లారు. ఈ మేరకు ఖమ్మం జెడ్పీసెంటర్ వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం సభకు వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు దామల్ల సత్యనారాయణ, మోటపోతుల బాబురావు, పల్లా రాజశేఖర్, లింగాల రవికుమార్, కొరివి దయానంద్, ముడుసు జాకబ్ ప్రతాప్, నర్సింహారావు, కాళంగి దేవదానం, సుధాకర్, కనకరాజు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మాలమహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన చలోహైద్రాబాద్ కార్యక్రమంకు మండలం నుంచి పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ ర్యాలీని మండల అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం జెండా ఊపి ప్రారంభించారు. సంఘం నాయకులు బైరం సుందర్, తెలగమల్ల నరేష్, దుంపల సుధాకర్, బీమాల రాంబాబు, సౌభాగ్యరావు ఉన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని మాలలు సభకు ప్రత్యేక బస్సు ద్వారా తరలి వెళ్లారు. తాళ్లపల్లి వెంకటరత్నం, కూరపాటి మధు, నామా ప్రశాంత్, శ్యాం, సింగి రమేష్, అశోక్, గుడిబండ్ల బాబు ఉన్నారు.

కామేపల్లి: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అన్నారు. సింహగర్జన కార్యక్రమానికి మండలంలోని మాలలు తరలివెళ్లారు. ఆంతోటి అచ్చయ్య, దొడ్డిగర్ల సుందరం, కన్నమాల వెంకటేశ్వర్లు, రాంబాబు, ఏనూటి రామనర్సయ్య, కాళంగి చలం, ఎన్నమాల రంగయ్య, దోమల బాలశౌరి తదితరులున్నారు.


రఘునాథపాలెం: కామంచికల్ నుంచి..


సింహగర్జనకు వెళ్తున్న నాయకులు..

నగరంలో పారిశుద్ధ్య పనులు


వ్యర్థాలను తొలగిస్తున్న కార్మికులు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరంలో స్వచ్ఛత పనులను చేపట్టారు. ఆదివారం నగరంలోని పలు డివిజన్లలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. డ్రెయినేజీల్లో వ్యర్థాలను తొలగించి, రోడ్లను శుభ్రం చేసి, వ్యర్థాలను తరలించారు. ఎస్సైలు, జవాన్లు పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ప్రతీ రోజు కొన్ని డివిజన్‌లలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

వ్యాసరచన పోటీలు


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఖమ్మంరూరల్: ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని జలగంగనగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆదివారం రెన్యువబుల్ 'ఎనర్జి సోర్స్' అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో జలగంనగర్‌కు చెందిన విద్యార్థిని వెన్నెల ప్రథమ బహుమతి, పెద్దవెంకటగిరికి చెందిన సీహెచ్ శైలజ ద్వితీయ బహుమతి, గోళ్లపాడు, పోలేపల్లికి చెందిన స్రవంతి తృతీయ బహుమతి సాధించగా బహుమతులు అందజేశారు. ర్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విజయోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కామేపల్లి: మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'పునరుత్పాదక ఇంధనం' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ప్రథమ బహుమతి కామేపల్లి హైస్కూల్ విద్యార్థి యస్‌డీ పర్వీన్, ద్వితీయ బహుమతి ఎంజేపల్లి హైస్కూల్ విద్యార్థి ఎస్.కీర్తన, తృతీయ బహుమతి పొన్నేకల్, గోవింద్రాల పాఠశాల విద్యార్థులు అరవింద్, యోచనకు అందించారు. ఎంఈఓ వెంకట్, ఉపాధ్యాయులు ధర్మ, రమేష్, కమల్, సీఆర్‌పీ, సీసీఓ ఉన్నారు.

సభ్యత్వాలకు స్పందన

ఖమ్మంఅర్బన్: టీడీపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని పార్టీ రాష్ట్ర నాయకుడు కూరపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ నగర్‌లో డివిజన్ నాయకురాలు మేకల సత్యవతి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాయకులు గుత్తా సీతయ్య, విజయ్, నాగేశ్వరరావు, నాగాచారి, సృజన పాల్గొన్నారు .

ఘనంగా కార్తీక వనసమారాధనలు

● విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో..


మాట్లాడుతున్న మదన్‌మోహన్

ఖమ్మంఅర్బన్: ఖమ్మంనగర విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విశ్వబ్రాహ్మణ వనసమారాధన కార్యక్రమం ఆదివారం నగరంలోని గొల్లగూడెంరోడ్డులోని పొదిల వెంకటేశ్వర్లు మామిడి తోటల్లో ఆటపాటల సందడితో వేలాదిమంది విశ్రబ్రాహ్మణ కుటుంబసభ్యులు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. విశ్వకర్మ జెండా ఆవిష్కరణ సంఘం రాష్ట్ర కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి ఆవిష్కరించారు. పూజా కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదనమోహన్ విశ్వబ్రాహ్మణ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షుడిగా వనసమారాధన కమిటీ చైర్మన్ విశ్వనాథుల పాపాచారి, కో చైర్మన్ విజయగిరి సదానందచారి, అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు, సంఘ అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు గౌరోజు వసంత్ బాబు, మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు వెగ్గలం శ్రీనివాసరావు, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట సోమేశ్వరచారి, కోశాధికారి వెగ్గలం వెంకటేశ్వర్లు, నగర ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు, రామాచారి, అర్చక పురోహిత సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామడుగు నర్సింహాచారి, జిల్లా అధ్యక్షులు పరిపూర్ణ చారి, కన్నోజు సువర్ణ ప్రసాదు, బాణాల వీరబ్రహ్మచారి, చెన్నోజు పుల్లయ్య, పాపయ్య చారి, శ్రీనివాస్ చారి, కడలి పరబ్రహ్మం, బాణాల లక్ష్మణ్, తుంపాల కృష్ణమోహన్, బ్రహ్మం, నాగేశ్వరరావు, బోగోజు సునంద తదితరులు పాల్గొన్నారు.

● కమ్యూనిటీ హాల్‌కోసం కృషి


మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంమయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిమిత్తం స్థలాన్ని మంత్రి ద్వారా ఇప్పించేందుకు కృషి చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి అన్నారు. ఖమ్మంలోని పోదిల్లా వెంకటేశ్వరావు తోటలో విశ్వబ్రాహ్మణుల వనసమారాధనలో ఆయన మాట్లాడారు. కృష్ణమచారి, నాగేశ్వరరావు, వసంత్ బాబు, శ్రీనివాసరావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

● రజక వనసమారాధన


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మం మయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): రజకులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కోరారు. నగరంలోని చెరుకూరి తోటలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనసమారాధనలో ఆయన మాట్లాడారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతి మాట్లాడుతూ... సమాజంలో రజకులను వివక్షతకు గురిచేస్తే అందరం సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ముదిగొండ సొసైటీ చైర్మన్ ఎలగొండ స్వామి, పంతంగి వెంకటేశ్వర్లు మాట్లాడారు.

● రెడ్డి ఉద్యోగుల కలయిక


ప్రభాకర్ రెడ్డిని సత్కరిస్తున్న తుంబూరి దయాకర్ రెడ్డి, గ్రేట్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: కార్తీకమాసం సందర్భంగా ప్రభుత్వ రెడ్డి ఉద్యోగుల ఆత్మీయ కలయిక, వన సమారాధన కార్యక్రమాలు సందడిగా సాగాయి. నగరంలోని మలీదు జగన్ మామిడి తోటలో ప్రభుత్వ రెడ్డి ఉద్యోగుల వన సమారాధన మహోత్సవం గ్రేట్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆనందోత్సాహాల మధ్య సాగింది. తుంబూరి దయాకర్ రెడ్డి పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న స్కూల్ అసిస్టెంట్ పెసర ప్రభాకర్ రెడ్డిని గ్రేట్ ప్రతినిధులు అభినందించారు. గ్రేట్ కోర్ కమిటీ ప్రతినిధులు యాచవరపు శ్రీకాంత్ రెడ్డి, దగ్గుల మాధవ రెడ్డి, రామసహాయం అజిత్‌కుమార్ రెడ్డి, సాంబశివరెడ్డి, పెసర ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాఘవ రెడ్డి, బలరావిరెడ్డి, రేగళ్ల ప్రతిష్ రెడ్డి, వెంకట రెడ్డి, పైడిమర్ల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

● ఎన్ఆర్ఐ పేరెంట్స్ ఆధ్వర్యంలో..


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ మధుసూదన్

ఖమ్మం సహకారనగర్: ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని చెరుకూరి గార్డెన్స్‌లో వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హిమబిందు, హన్మంతరావు, పెద్దినేని రాధాకృష్ణ, శ్రీనివాసరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతికి సంతాపం

ఖమ్మంలీగల్: ప్రజా హక్కుల ఉద్యమకార్యకర్త, న్యాయవాది, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యులు చల్లా శంకర్ (71) ఆదివారం తెల్లవారుజామున గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయన మృతికి బార్ అసోసియేషన్ బాధ్యులు, పలు న్యాయవాద సంఘాలు సంతాపం తెలిపాయి. ఆయన ఖమ్మంలో 1953లో చల్లా, రాజమ్మ దంపతుల మూడో సంతానంగా జన్మించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర బాధ్యుడిగా జిల్లా బాధ్యుడిగా, పీడీఎస్‌యూ స్థాపకుడిగా గుర్తింపు పొందారు. ఎన్‌కౌంటర్ కేసుల్లో బాధితుల పక్షాన హైకోర్టులో పలు కేసులు వేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టెర్రరిస్ట్ చట్టం కేసు ఎదుర్కొన్న మొదటి వ్యక్తి. ఎమర్జెన్సీ కాలంలో జైలు జీవితం సైతం గడిపారు.


నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

పాలు పార్టీల నాయకులు, న్యాయవాదులు నున్నా నాగేశ్వరరావు, చింతనిప్పు వెంకట్, తిరుమల్‌రావు, కొల్లి సత్యనారాయణ, దండా సుధాకర్, సుగుణారావు, రవీంద్ర, కృష్ణారావు.. శంకర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఆరోగ్యంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యులు రామచంద్రరావు

ఖమ్మంవైద్యవిభాగం: 'ప్రతీ నెలా మొదటి ఆదివారం ఆరోగ్యంపై అవగాహన అనే కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వైద్యులు రామచంద్రరావు అధ్యక్షతన ఖమ్మంలోని పుల్లఖండం టవర్స్‌లో వివిధ ఆరోగ్య సమస్యలకు-ప్రకృతి వైద్యం అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లఖండం టవర్స్ అధినేత, లాయర్ పి.బి. శ్రీరాములు, శ్రీదేవి, పిరమిడ్ సొసైటీ బాధ్యులు కాసిన ఆనంద ప్రసాద్, సిద్ధార్థ యోగ విద్యాలయం యోగా మాస్టర్ కోదండరావు, తన్నీరు వెంకన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

తడిసిన కల్లాల వెంట ధాన్యం...



పట్టాలు కప్పుతున్న రైతులు

కూసుమంచి: తుపాన్ ప్రభావంతో ఆదివారం సాయంత్రం మండలంలో చిరు జల్లులు కురవగా ధాన్యం ఆరబోసిన రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని కాంటాలు వేయాలని రైతులు వేడుకుంటున్నారు.

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోయాయి. మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం తడిసిపోయింది. కాగా కొంత మంది రైతులు ధాన్యం ను కాపాడుకునేందుకు పట్టాలు కప్పేందుకు నానా అవస్థలు పడ్డారు.